శ్రీమత్సర్వదేవతాభ్యోనమః

శ్రీ

కామేశ్వరీ శతకము



తిరుపతి వేంకటేశ్వరులుచే
రచింపఁబడినది.

మూఁడవకూర్పు 1,000 ప్రతులు.



బందరు మినర్వాప్రెస్సునందు ముద్రింపఁబడెను.

1934.

 [వెల రు. 0-4-0



కామేశ్వరీ శతకము

శా. శ్రీరామారమణాదినిర్జరశిరస్సేవ్యంబు సంసారసౌ
ఖ్యారామాంకురదోహదంబు పరితాపాసార మత్యంతశో
భారమ్యంబు పరార్థదాయకము నీ పాదంబు మోదంబు పై
వారం గొల్తు నమస్కరింతు మది సంభావింతుఁ గామేశ్వరీ. 1

శా. నేరం జేసియు నేరకేసియును మన్నింపన్ ఘనత్వాది మా
ర్గారంబౌనని నిశ్చయించుకొని నా తప్పొప్పులం జెప్పి సం
సారాంభోనిధి నుత్తరించుటకు నిచ్చ న్నిచ్చలుం గోరి ని
న్నారాధింపఁగఁ బూనినాఁడ దయలేదా? తల్లి! కామేశ్వరీ. 2

మ. అనురాగానుగతాంగనాజితులపై యానందవిభ్రమముల్
వనితాసౌఖ్యపరమ్ము చేసి మనమున్ వారింపఁగాలేని నా
ఘనసంసేమిటికంము నోర్క్యకరుపున్ వర్చింపు యూహన్ మానసే
రని నన్నెట్లు ధరించెదో యిటులఁగఁగా రాఁ పంబ! కామేశ్వరీ. 3

మ. తలఁచే నెట్లు విరాగమందు మది సంధానింతునన్ మాకు నీ
కెటులఁగన్ రానిద? యట్టి నాదుమది కేదే నొందు వైకల్యమున్
నారమున్ దీయు నిమిత్తమేర్పఱచి యేమైనా వాంఛ్యముంగాఁ గృప ద
క్కరిణి న్నెన్నుమ దరింతుఁ? చెప్పు మది సౌఖ్యం బెట్లు? కామేశ్వరీ. 4

మ. చదువన్ లేదొక విద్యలేనియును యూహ్యాలాపమేకాని నే
నొడుగన్ లేదొక యొనికేనియును సోహో యంటయేకాని నే
వదకన్ లేదొక చెప్పకేనియును నా వింకెంటయే కాని యి
య్యదియే కీర్తిగ వెల్లకార్యములు నా కౌఁగాక కామేశ్వరీ. 5

మ. ధనమార్జించితి నిచ్చితిన్ యశము నందంగంటి భోగమ్ములం
దనివిన్ జెందితిఁ ద్వత్కటాక్షమున విద్వాంసుండనై మించితిన్
జననీ! యెందుఁ గొఱంత నాకు లవలేశంబైనను లేదు నీ
చన వున్నప్పుడొకంట రిక్తుఁ డగునే సంసారి? కామేశ్వరీ. 6

మ. జననంబందుట పెద్దయౌటయు గృహస్థత్వమ్ము గైకొంట సం
దనులం గాంచుట పెండ్లిసేయుట యిటుల్ నానాఁటి కేదేనియున్
బనియున్నట్టులె తోఁచు నొక్కొకపనిం బైపై విసర్జించి శాం
తిని వేగం గని నిన్నుఁ గొల్చుటయె ముక్తిప్రాప్తి కామేశ్వరీ. 7

మ. ధనమార్జించుట గాదుసూ ఫలము విద్యల్ నేర్చుకొన్నందు! కి
మ్మనమున్ సత్క్రియలందుఁ జొన్పవలె సామాన్యమ్ముగా ధర్మమే
తన కృత్యంబని యెంచికోనలయు సద్దానన్ బరిజ్ఞానమున్
గొని నానాఁటికి నిన్నుఁ జేరవలెఁ గోర్కుల్వీడి కామేశ్వరీ. 8

శా. దేహస్వాస్థ్యముకన్న వేఱొకటి ముక్తిప్రాప్తికిన్ సాధనం
బూహింపంబడదెందు, దానికి మహాయోగుల్ త్వదీయాంఘ్రిసే
వాహంభావము హేతువందు రది నిన్నర్థించుచున్నాఁడ సం
దేహంబేటికి? "దేహి"యన్నపుడు శక్తీ! తల్లి! కామేశ్వరీ. 9

శా. ఆధివ్యాధిపరీతమైన తనకాయం బర్థిఁ బోషించుచున్
శోధింపన్వలె వేదశాస్త్రములు సంశోధించి యద్దానిచే
సాధింపన్వలె ముక్తిమార్గ మదియున్ సాధించి మోక్షార్థికిన్
బోధింపన్వలె జన్మమన్న నదియే పో! దేవి! కామేశ్వరీ. 10

మ. ధనమున్నన్ సతిలేక తత్సుఖము సందర్భించినన్ సంతతిం
గన కాభాగ్యముగల్గ వేఱొకటి య క్కామ్యంబు చేకూర నిం
కను నొక్కం డదిగల్గ నొక్కఁ డదియుంగల్గన్ మఱొక్కండు తే
దనుకోల్దప్పుడు తృప్తి యొక్కరణి లభ్యంబౌనా? కామేశ్వరీ. 11

మ. జననాభావ మనుగ్రహింపు మది నీ శక్యంబుగాదేని పై
జననంబందును నాకొసంగు మెటులో సంగీతసాహిత్యముల్
పనిలేదీ యుదరంపుఁ బోషణకునై భాషాంతరంబుల్, జగ
జ్జననీ! దీనికి నింత వ్యర్థపుఁ బ్రయాసం బేల? కామేశ్వరీ. 12

మ. ఎవఁడే రీతిని బెట్టిపుట్టు నటులే యేర్పాటుగన్ వాని వృ
త్తివిశేషమ్ములు, దీనికింత మదినుద్రేకించి తానెక్కుడౌ
వ్యవసాయం బొనరింప నేమి యగుఁ? ద్రవ్యాప్తిఁ గోరుఁడా బిచ్చమె
త్తవలెన్! కర్మముదాఁట నెవ్వరికి సాధ్యంబౌనె? కామేశ్వరీ. 13

మ. ఇలువేల్పైనను దాతనైనను మఱింకేమైనను న్నీవె నీ
బలమొక్కించుక కల్గువారలకు నైశ్వర్యమ్ము హస్తస్థితా
మలకప్రాయము, నిన్నువీడి నరులం బ్రార్థింపఁగాఁ గల్గునే
కలుముల్? ధేనువుగాక దున్నలెటు దుగ్ధమ్మిచ్చుఁ? గామేశ్వరీ. 14

మ. నరనాథుల్ పలుమంది మిత్రులయియున్నం గాని తత్సన్నిధిన్
స్థిరవాసమ్మొనరించునట్టి పని నాచేఁ గాదు నీవంటి స
త్కరుణాశాలిని పెంపఁగాఁ దెలిసి విద్యాబుద్ధులన్నేర్చి నేఁ
బరులన్నిత్యము గొల్చుటొప్పగునె? యంబా! దేవి! కామేశ్వరీ. 15

మ. ఋణబాధల్ వ్రణబాధలం ద్రుబుధు లాయీ నాకిష్ట దా
రుణమై తారసిలెన్ ద్రిశుద్ధిగ నపస్థుం డీతఁడన్మాట ధా
రుణి భూపత్కటాక్షవీక్షణము రాగోపించు వేఁగొక్క కా
రణ మింకియ్యెడ లేదిదే నిజ మపర్ణా! తల్లి! కామేశ్వరీ. 16

శా. నాకుం జూపిన దేవుఁ డెట్టిగతినైన న్నీరుదాఁ బోయఁడే
“యేతిన్మనకేగుఁగాల”మని లో నేడ్వంగనేమా? నవీనం
దారుల్ మాత్రము సర్వభూతులను బోడింబందినే? లోటునే
దే నారామనకైనఁ? దృప్తికలవాఁడే రామ? కామేశ్వరీ. 17

మ. “తమపుత్రుల్ స్వమతేతరమ్ములగు విద్యల్ నేర్చి పోకుంగడు” రం
చు మతభ్రష్టులఁ జేయు పండితులు నీచుల్ గారె? కీరంజి ద్ర
వ్యముకై కూఁతుల నోనలందులుగఁ జేయన్ లే? గురువ్వార దూ
ఆ మహోపాఁ గలికాలపున్మహిమ వార్యంబా? కామేశ్వరీ. 18

శా. ఆచారమ్ములు పోయె వేదములయం దాసక్తి లేదాయె దు
ష్టాచార్యము హెచ్చె నీచులకు నాధిక్యమ్ము రాపచ్చె సం
కోచం బెందును లే “దిహమ్ము పర”మన్ గొండాటకుం బోరువా
రేసోటం గనరాదు పాపమిది యేమీ? తల్లి! కామేశ్వరీ. 19

మ. మును నుద్యోగులు లేరొ? వారలు ధనమ్ముంగూర్పరో? పూర్వ వ
ర్తనలన్ మానిరె? పూనిరే? మలినమా ధర్మమ్ము వారిట్టు, లే
మనవచ్చున్ బ్రకృతప్రపంచగతి, వర్ణాచారముల్ మారె నె
వ్వని నెవ్వండని నిశ్చయింపఁదగునో వామాక్షి! కామేశ్వరీ. 20

మ. సకలమ్ముం గొఱగించుకొందు రకటా! సన్యాసులా? కారు, బొ
ట్టొకయింతేనియు ఫాలమందిడ రదేమో! ముండలా? కారు, వి
ప్రకులోత్తంసులకిట్టి పాటుగలిగెన్ బైవారిమాటేల? యెం
దుకు లోకంబిటుమారె? నీకెఱుఁగరాదో! దేవి! కామేశ్వరీ. 21

శా. అచ్చాఫీసులటంచు హూణుల కుపాధ్యాయత్వమంచున్ మఱిన్
వెచ్చంబిచ్చెడి బచ్చుటిండులకడన్ వేదాంతమంచున్ మహో
ద్యచ్చారిత్రులు పండితుల్ మెలఁగఁగా నయ్యెంగదా! పొట్టకై
చచ్చున్ గాలమువచ్చె గౌరవము నాశంబయ్యెఁ గామేశ్వరీ. 22

మ. "బలి పాడాయెను గర్ణుఁడుం జెడియె విప్రస్వాములర్థించు కో
ర్కెల నీఁబూని, మఱెవ్వఁడెట్లునిలుచున్ బృథ్వీస్థలిన్, దాత గా
వల" దంద్రజ్ఞులుగొంద, ఱిందుఁ గల లాభం బింత గుర్తింప రి
క్కలికాలం బిటు కాలుచున్నయది డిక్కా, మొక్కా? కామేశ్వరీ. 23

శా. నానానీచకృతుల్ పొనర్చి సుతుహూణప్రక్రియాధ్యక్షుఁడౌ
వానింజేసినఁ "బొట్టకూటికిది నేర్వంబడ్డ" దన్నట్టి వి
జ్ఞానంబించుక లేక వేదమనినన్ శాస్త్రమ్ములన్నన్ సదా
తా నిందింపఁగఁ జొచ్చు వాఁడెఱుఁగునే తత్త్వమ్ము? కామేశ్వరీ. 24

మ. గురువన్నన్ భయభక్తులించుకయు లేశమ్మునం గానరా
వరయన్ రావొకకొన్నియేనియును మర్యాదాస్థితుల్ హూణవి
ద్య రహిన్నేర్చెడి బాలురందు, భృతకోపాధ్యాయతాదోషవి
స్ఫురణంబియ్యది కాక వేఱుగలదే మూలంబు? కామేశ్వరీ. 25

మ. ధనమార్జింపదె వేశ్య? యంతకును నింద్యంబౌ నసత్యప్రవ
ర్తనయున్ సేవయు విప్రజాతులకు మేరా? "నశ్వవృత్త్యా కదా
చన"యంచున్ మను వాడఁడా? యిది యమాష్యంబిట్టికాలమ్మునం
దన వర్ణాశ్రమపద్ధతుల్ విడుటయు న్న్యాయ్యంబె! కామేశ్వరీ. 26

మ. ఎవఁడేగోతినిఁ ద్రవ్య దాన మతి వాఁడేకాక "తాఁజెడ్డ కోఁ
తి వనంబెల్లను గాఁజెఱిచెఁ" గులనీతిందాఁట శంకించు న
ట్టి వివేకాత్ములఁగూడఁ ద్రోయుటకుఁ జాడీకోరు లత్యంతగ
ర్హ్యవిధు లోభనసేతు రయ్యది సహ్యంబౌనె? కామేశ్వరీ. 27

శా. "మాల ల్దవ్వున నుండఁగావలెనె? యామ్నాయమ్ము లంఘింపరా
దే? లండన్ జన నేమగున్? మడికి నిస్త్రీబట్టి వింద్యంబటే?" యం
చాలోచింతురు పూర్వ మెప్పరును లేరా? యింతివా[illegible]!
పాలంబోలు కొలమ్ము వారలకు నీ పాక్షేల? కామేశ్వరీ. 28

మ. మనధర్మమ్ములు తప్పు లన్యమత ధర్మమ్ముల్ ప్రశ[illegible]మ్ము లం
చును వాపోయెడి మూర్ఖులే యుధియామున్ [illegible]
డొవరం జెట్టెడి విద్యకుం గలద [illegible]
జన? తా నియ్యది వేడమౌనో! మలి [illegible]స్త్రం[illegible]! కామేశ్వరీ. 29

మ. తనధర్మమ్మున కన్యధర్మ మది[illegible] [illegible]
కొని వర్తించిన వ్యావహారికులు తిన్ [illegible]ట్టించి[illegible]? [illegible]
సిన యాచారము వారి కేమిటికి [illegible]? [illegible]
వని మాతృమ్మునఁ దాను [illegible]! కామేశ్వరీ. 30

మ. [illegible] గికురించి విత్తముగొనన్ [illegible]
క్కురుల న్నిక్కము న్యాయవాదులని పల్కం [illegible]
స్ఫురణంబంతయు వీరియందుఁ గనవచ్చున్ [illegible]
ధర [illegible]స్తు న్జెడఁడీయఁ గారకులు [illegible] కామేశ్వరీ. 31

శా. ఈవే యింద్రుఁడ వీవె చంద్రుఁడ వటం [illegible]
కావేశమ్ము మెయి న్నుతించు కవు[illegible]! యెంత [illegible]
దేవి! [illegible] కొన్ని పద్యముల నీ [illegible]మ్ము వర్ణింపరా
దా? విత్తమ్ముకొసంగు [illegible] కామేశ్వరీ. 32

మ. కలవారెందఱు? రిక్తులెందఱు? [illegible]ంజాలధూస్తృప్తి నా
ద్యులు బంగారము మెక్కి మృ[illegible] దడమ్య [illegible]మున్నారె? యి
క్కలుము ల్నిక్కములో? వయస్సుసతమౌ? కాయంబు నాపాయమౌ?
కలమే విక్కలరో? మఱేల ధనికు ల్గర్వింత్రు? కామేశ్వరీ. 33

మ. అతిథు ల్వచ్చిన గారవించుటకుఁ బ్రత్యబ్దమ్మున న్నీ మహా
వ్రతము న్సల్పుటకు న్సుఖమ్ముగను గార్హస్థ్యప్రచారమ్ము సం
తతము న్నిల్పుటకు న్సరాసరి సిరిన్ దల్లీ! నినుం గోర ని
చ్చితి నా మాత్రము చాలు నెందు కధిక శ్రీమత్త? కామేశ్వరీ. 34

మ. తలిదండ్రుల్ పనిఁబూని బాల్యమున విద్యాబుద్ధుల న్నేర్ప లే
దలమిన్ ద్రవ్యముగూర్చి యిచ్చుటయులే దీ నాకు సర్వమ్ము నీ
బలమే కారణమై యొసంగ జననీ! ప్రార్థింతు నీరీతిగాఁ
గలకాలమ్మును బోవని మ్మధికమున్ గాంక్షింపఁ గామేశ్వరీ. 35

శా. ఈ వేళన్ మృతియేని రేపటికి నం డేతాదృశమ్మైన యీ
జీవమ్మందును గాయమందును సుతస్త్రీబంధుగేహాదులం
దేవా యేనియు నాస సేయు టది తప్పే యొక్కచోఁ జేసినన్
భావింపన్నిది "నెంత సత్య" మనచుం బల్మారుఁ గామేశ్వరీ. 36

మ. తమ ప్రాయమ్మునఁ బూర్వలోకవులు చిత్తభ్రాంతిచే స్త్రీసమా
గమముంగూర్చి రచించు నాటకములుం గావ్యమ్ములుం జూచి బా
ల్యము నట్లో పడలించి యౌవనను రా నా సౌఖ్యమందు న్మనిం
గి మానం బిప్డు డసీ యటంచును విరక్తింజెందెఁ గామేశ్వరీ. 37

మ. అనుమానింపక కల్పనారచితమై నా సత్పాలించు నె
మ్మనముం ద్రిప్పఁగ లేక దుర్విషయము ల్మన్నించుచు న్సాధుస
జ్జనసాంగత్యము వీడినట్టి పరమాజ్ఞాని న్నను న్నుడివ
ర్తనముం గార్చిన నీ కృపారస మపారం బంబ! కామేశ్వరీ. 38

మ. మగని న్మోహింప సతీసుతాది గత సంబంధమ్ము సర్వమ్ము క
ల్పిత మావ్యారల పోషణార్థమ కదా! లెక్కింపఁగా రాని దు
ష్కృతలం దేహి యొనర్చు టక్కటకటా! యీ బంధమే యీ జగ
త్త్రితయం గాంచనె నీ వలోక్య గని నీచేఁ గాదె కామేశ్వరీ. 39

మ. ఒక కొంతేని నిజమ్ము గాని వనితాయోగంపు సౌఖ్యమ్ము స్వ
ప్నికమౌ లమ్మని నిర్ణయించుటఁగదా చేట్పాటు వాటిల్లె నీ
వొకటింకేయ వలోక్య టయౌ నిదితే మా ప్రేమ్మముం జూపు వం
చకటా! యిట్టిమహాత్మ్యలుం గెడుదు రన్యాయంబు కామేశ్వరీ. 40

శా. జ్ఞానం బించుక లేని కన్నియలతోఁ గైవల్యముం జెంది బ్ర
హ్మానందం బిదియంచు నెంచు బుధులన్నా! యెంత మాహాత్మ్య మెం
తే నింద్యమ్మని నోటఁబల్కుచును దేని న్వీడఁగాలేరు వి
జ్ఞానుల్ దానిఁదలంచిన న్బెడము నాశ్చర్యంబు కామేశ్వరీ. 41

మ. గృహశృంగారము చేసి చేసి గృహిణీశృంగారముం జేసి చే
సి హృదంతఃప్రతిబింబితమ్ములగు నిస్సీమంపుఁ గోర్కుల్ వృథా
బహుళత్వమ్మును బొందఁ దిన్మయత సంభావింపలేఁ డన్న, మీ
యిహమే శాశ్వతమంచు నెంచు కుజనుం డెంతేనిఁ గామేశ్వరీ. 42

మ. ఎవ రేమన్న మతేమికాని మదిలో నేరీతి యూహింతు నే
యవనిన్ శ్రీయనవేళుకా విదితయే మాయాఘం మ[illegible]ని కే
రు వశుల్ గారె! యథార్థము న్క్రియముగా పూరించి పద్మచ్ఛదాం
బువిధ న్వర్తిలు నేర్పుగన్గొనరె [illegible] కామేశ్వరీ. 43

శా. ఎన్నో సంసృతు లెంచఁగా తరణు లెన్నేయయ్యె నెన్నో గృహా
లెన్నో దేశము లెన్నియో వసతులై యీమాయకాయమ్ము నేఁ
గన్నన్ గ్లానదు ముందుముందరి యంగా లేదు కాలంబు నీ
బు న్నీదౌ దయగల్గు నంతకుఁగదా మోహంబునుమ్మా? కామేశ్వరీ. 44

శా. ఏయేకార్యములందుఁ దన్మయుఁడనై యేమంటినో మున్ను, నా
కాయాకార్యము లెల్ల నిప్పటికి సేయ[illegible]క్రియం [illegible]ము ని
మాయం దాఁటుటకు న్ద్రిమూర్తులకు సామర్థ్యమ్ము లేదన్నచో
జాయాపుత్రహితార్థులై నరులకున్ శక్యంబె? కామేశ్వరీ. 45

మ. ఒకమాట న్వచియింతు మత్సుకృతమో దైవమో గాని నే నెట్టిదు
ష్ప్రకృతిన్ మగ్నత జెంది యుండినను మోక్షంబునన్ జ్ఞానమ్ము స
త్కర్మక భక్తి న్భవదీయపాదయుగళిం గల్పించె నీకృప్ప మి
న్నక పో నేర్చునె? ముక్తి నాకిడదు నన్నుం దేనిఁ? గామేశ్వరీ. 46

మ. వ్యసనమ్ముల్పదివేలు గల్గినను నామాసక్తికిన్ లోపము న్త
ద్రససంపత్తులు దేహగేహములకే రాగిల్లదన్న ప్పుడాం
డు సారన్నేర్చునె వారిచిత్తముల? దేమున్నారిలో నిల్లవ
గ్రసాత్వమ్ము వహించి నిన్ను మఱవంగా లేదు కామేశ్వరీ. 47

మ. మన వీ దుర్వ్యసనమ్ముల న్మతిగి ధర్మంబెల్ల లంఘించి యీ
జననమ్ము న్వృథ నేయుచుంటి నని పశ్చాత్తాపముం జెందుచు
న్నను దుర్వృత్తి యొకింత కాలము ననుం గాతించెఁ బ్రారబ్ధక
ర్మనిదేశం బనివార్య మన్నపలు కామ్నాయమ్ము కామేశ్వరీ. 48

శా. కష్టంబేని సుఖంబులేనియును భోగమ్మేని రోగమ్మలే
నిష్టంబేని యనిష్టమేని మఱి యింకేదేనిఁ బ్రారబ్ధని
ర్దిష్టంబై సమకూరు నన్న నిగమాదేశమ్ము తప్పింపఁగా
సృష్టింజేసెడి బ్రహ్మకేనియుఁ దరంబే ? తెల్పు కామేశ్వరీ. 49

శా. ప్రారబ్ధమ్మున నమ్ము సంపదలు నాపత్తుల్, తదంతర్గతుల్
ధీరుల్ గా రోకదంగి నీయుభయమున్ దీర్చ న్సమర్థత్వమె
వ్వారల్ గాంచిరొ వారె ధీరులు బుధుల్వారె కవుల్వారె యు
వ్వారె ముక్తులు వారె నీవు మఱియవ్వారేరి ! కామేశ్వరీ. 50

శా. అంబా ! లేదని యేద్వ నున్నదని యత్యానందముం జెంద నా
కుం బాల్యమ్ముననుండి యీసరణి చేకూరె న్నచత్వాదప
ద్మంబే సద్గురుడై గాంచు దలంతు నితరుల్ [illegible]మ్ములే కాదటం
చుం బాటించెఁ ద్వదైక్యమిట్లు కనకద్భుద్ధ్యాన ? కామేశ్వరీ. 51

మ. జననం బెట్టిదొ గట్టమాందు ? ఘోడంబెమ్మా [illegible] మనస్మృతి
గనసం[illegible]న మానేమి ! కూర్మనును మాత్స్యమ్ము న్వరాహమ్మునై
కొనలేదే సుధామునీ యాశమ్ము నవిరాగం ? డింతకన్నన్ నిప
న్నన [illegible] కంబ ! నీ దయ నమస్సింపఁ గామేశ్వరీ. 52

మ. పరమానందము [illegible] బ్రహ్మయనుచున్ పరిస్ఫూర్తుడంచు న్నితా
కన[illegible] జనులు తెంకుల్ నేయుదుర్ నీవు తత్త్వ
[illegible] లోకప్రసిద్ధ [illegible] మన్ దాఁ గాంచెదా సుందు తం
కనుల న్నిక్కపుమేలెంగి రా మరిమె నేఁ గొంటిఁ గామేశ్వరీ. 53

శా. ఫాలమ్మందునఁ గుంకుమన్నిగిపి విద్యుత్తా కపిత్వాధక
ళ్యాలంబమ్ములు నీదుపాదములు చిత్తాంభోజ మందిన్పఁ జే
సి లోలుండయి నిల్పువాని కెడ రెండెకెన్ [illegible] వాఁ
డే లోకమ్మున నేగ నేవియగు ? సత్యమ్ముండు కామేశ్వరీ. 54

మ. శతలేఖివ్యవధానిఁ జేయవొ? పచస్వారస్యముం గూర్పవో?
"ప్రతిలే రీతని" కన్న పేరిడవొ? ద్రవ్యం బీయవో? రాజుల
న్నుతులం జేయవొ? యెన్ని యున్నతుల సానందంబు గల్పింపవో?
గతినీవే యను వారికేమి కొదవో కామాక్షి? కామేశ్వరీ. 55

శా. విద్వత్కీర్తి మంచు నిక్కెదరహో! వేదమ్ములున్ శాస్త్రముల్
హద్దుల్ పద్దులు గల్గియున్నవియొ! యేలా నేర్వఁగా వచ్చు? నీ
పద్దార్ఢ్యం బది యేమిచేయఁ గలుగున్? సత్యప్రతుష్మన్నబల్
ముద్దుల్ దిద్దిరి తత్సముల్గలరె! యీ లోకానఁ గామేశ్వరీ. 56

మ. ధనికుం డెవ్వఁడు? రిక్తుఁ డెవ్వఁడు? భవత్కారుణ్య తచ్ఛూన్యతల్
పొనరించు న్మతి వానివీనిఁ గ నరున్ భూనాయకు న్మతుప్రజి
త్తును వేగం బరిమార్చ న్యాయ మెదయందుం జేర్చి నాఁడా నుద
ర్సను రిక్తు న్బదభక్తు రాజుగ నొనర్పన్ లేదె? కామేశ్వరీ. 57

మ. మనరైశ్వర్యములెంత? యెంత మద? మమ్మాంధాతకన్నన్ యయా
తినృపోత్తంసుని కన్న మొల్చినవె నెత్తిన్ గొప్పతశృంగమ్ము! లి
చ్చినదిం దిన్నదిఁ దక్క వమ్మని మదిం జింతింపఁగాలేని దు
ర్గనులున్ రాజులె? వారిఁ జూచు కవియున్ ధన్యుండె? కామేశ్వరీ. 58

మ. మనకన్నుల్గనుచుండ నెందఱుజను ల్మన్నైనారో? కానున్న వా
రును నింకెందఱొ? యంచుఁ దెల్పమెయి ధీరుల్ సంసృతిన్ లోన న
మ్మనివారయ్యును జైక నమ్మినగతి న్మన్నింతు రవ్వారి వ
ర్తన మవ్వారికె గోచరం బితరదుష్ప్రాపమ్ము కామేశ్వరీ. 59

శా. లక్ష్మీ తెచ్చెదఁ గోట్లు తెచ్చెద సిరుల్ రక్షింతు శిక్షింతు న
ధ్యక్షత్వమ్ము వహింతు నంచు నిటులుప్పాల్ సేయుదె కాని తా
యక్షీణుండగునే! యథోచితముగా నావేశకావేశయే
కుక్షిం దేర్చెడి నీదుభక్తులకుఁ జిక్కెన్నెవ్వ కామేశ్వరీ. 60

మ. అనవద్యాంగికి నాథుఁ డొక్కఁడు; డొకండో హాస్యాస్పదంబైన కా
మినికి న్నాథుఁడు; వేశ్యాలోకం బిరువురం బ్రేమించుఁ దుల్యమ్ముగా
మన మేతాదృశమంచుఁ జెల్పుటయు సామ్యం బె? యద్దాని తృ
ప్తి నిరూపింపఁ దరం బె? యయ్యది యిటుల్ ఋపించుఁ గామేశ్వరీ 61

శా. కట్టు న్మేడ యొకండు వేఱొకరుఁడుం గట్టుం గృహం బన్యుఁడుం
గట్టుం జిన్నకుటీర మింకొకఁడు ప్రాకం గాఁ బురమ్ముండు వాఁ
డెట్టు లోర్మెడముగాంచు వీరు నని యట్లే కాంతు రీకోర్కులన్
గట్టల్ గుట్టులు సేయునట్టి మది కెగ్గో? సిగ్గో? కామేశ్వరీ. 62

మ. తన విత్తమ్మని యన్యవిత్తమని యాత్మన్ గొంక మంకింపఁ గాఁ
బనిగే దన్నియు స్వీకరింపనగు, నెప్పట్లం బ్రయత్నమ్ముఁ జే
సిన మూఁడు స్సురితమ్ము, గర్మమున నచ్చెం బోయె నన్నట్టు లుం
డనగున్, గల్గునె స్వీయమం చొకటి యొన్నం డేనిఁ గామేశ్వరీ. 63

మ. తనజన్మించిన వేళఁ దెచ్చెకొ తనో తాఁ బోవున వేళఁ గై
కొనునో యంటికెఁ గాని దెట్టిదియు మూఁడుల్ స్వీయమంచుం దలం
చిన నే నొప్పను; గర్మ మొక్కటియ యగున్ స్వీయమ్ము, వచ్చుం జనుం
జనతో నయ్యది, తచ్చరిత్ర మతిచిత్రం బంబ! కామేశ్వరీ. 64

శా. సంతానమ్మున ముక్తి చేకుఱుటయే సత్యమ్ము యేనిం గడ
సాంతమ్ము ల్పశుపక్షికీటములు మోక్షమ్మందు నెం దిక్కమి
క్కాంతిం గ్రమ్మంగులు గొడ్డువాండ్రగుటయుం గల్గుం దటస్థింపవీ
చింతల్ గాని కటంబ నిక్కమకదా! శ్రీదేవి కామేశ్వరీ. 65

మ. ధనముం దిచ్చ యొకప్డుఁ గామినులపైఁ దాత్పర్య మొక్కప్డుగే
హనివాసమ్మున నొక్కవేళఁ బరదేశావాసమం దొక్కవే
ళను వైరాగ్యమునం దొకప్డుఁ డొకనేకం దానికిన్ భిన్నమం
దును వర్తింపుమునమ్ము గట్టు నరుఁ డెంతు న్మర్తిఁ గామేశ్వరీ. 66

మ. తనవిత్తమ్మును గట్టువాఁడు పరిమాంపి న్నెచ్చుఁ గా దానికే
తనస్వాతంత్ర్యము లేనిచోఁ దనయునిం దిత్తప్డుఁ గాఁడించి యా
తని సద్వర్తన కారణమ్ముగఁ బరిస్థానమ్ము తానందునే!
ఘనుల్ మానులతోడ గామి నిది యజ్ఞానంబు కామేశ్వరీ. 67

శా. భార్యాపుత్రులయందు రక్తియును ద్రవ్యంబందు నాసక్తియే
యూర్ధ్వప్రాంతము! దెంతమాత్రమున నేమౌను? న్మతమ్మందు నై
శ్వర్యం బస్థిరమాత్మజాతులటు గీ, జన్మం బనిత్యం బన
శ్చర్యాల్ త్యాజ్యము లన్న జ్ఞానిగను నీ స్థానమ్ము కామేశ్వరీ. 68

శా. ఎంతే ద్రవ్యము దేశము ల్తిరిగి యేదే రీతి నార్జించి భూ
కాంత శ్రీ వహియింపఁ బో నొకఁట నిక్కంజక్కఁ గూర్చున్నచో
నింతిం బిడ్డల నన్నవస్త్రములకై హింసింప గాఁ బోను గా
స్వాంతం బెందుల కింక నేనిఁ గుదియింపన్ రాదు? కామేశ్వరీ. 69

మ. మన మీపాటికి శాంతము న్సలుపు మంబా! సర్వ భోగమ్ములుం
గనినాఁడ న్సగమాయె నాయువును, సంస్కారుల్ "కనౌషష్టి" నా
వినమే! పై సగమైన బ్రహ్మము వినా విశ్వమ్ము సర్వమ్మస
త్తను చర్చన్ గమనింపని మ్మధికము న్బ్రార్థింపఁ గామేశ్వరీ. 70

మ. ధనమంచు న్గలదొక్క చిక్కదిగొనన్ దాత్పర్యమే లేనిచో
జననాథు ల్కృతి యొంద ఉంచుగా కవి శాస్త్రముల్ గొల్చుమన్!
బనియే మొక్కనితోడ నొక్కనికి నీ పార్శ్వమే కాక కోఁ
తిని గొండెక్కనదాని నయ్యది తృటిం దింపించుమీ కామేశ్వరీ. 71

మ. ఎవ రేమన్న మ దేమి? నిన్ను మదిలో నెవ్వాఁడు తా నమ్ము వాఁ
డు విశేషమ్ముగు సౌఖ్యముం బడయువాఁడు న్మాన్యుఁడు న్ధన్యుఁడున్
గవియుం గాఁగలఁ డాపద ల్బాయు నిక్కాలమ్మున న్వానిఁ గ
న్గ్రహింపన్ సన్ననచోఁ గొలంగు నను రక్షింపుం బంబ! కామేశ్వరీ. 72

శా. నాకు న్నీరును దిక్కటంచు మది సంభావించు టే కాని యే
వ్వారు న్నీరును గష్టమొక్కనయెడ న్వారింపఁగాలేరు నీ
వో, రాఁబోయెడి వానితోడ నది యేగోరిన్ వారింతు నీ
వే రాజిల్లుము నాకు దిక్కగుము, నిన్నే గొల్తుఁ గామేశ్వరీ. 73

శా. నీవే ప్రోవనిదానవే యపుడు నన్నే వారు రక్షించి? గా
యీ వాంఛింపఁగరాని వ్యాధియు బుగం బన్నేని పై చిక్కు, లున్
పై వాంఛాయము వ్రాల నన్నెట్టిఁ బ్రమటి వ్యాపించి దేహగతం
బం బిచ్చు టటుండ మాన మిడవే? శ్రీదేవి, కామేశ్వరీ. 74

మ. మనుజుల్ గొల్వఁగ నేల యన్యులను? "నోమాతుః పరాదేవతా"
యను వాక్యమ్మున మాతృశబ్దమున కన్వర్థమ్ము గా నేర్పునే
జననీరూపమున న్సదా నులభపై శాసించు నిన్నున్ భజిం
చినఁ జేకూరవె భుక్తిముక్తులు యశశ్శ్రీ యెందుఁ గామేశ్వరీ. 75

శా. గాయత్ర్యర్థము నిన్నుఁ దెల్పుటయె నిక్కమ్మౌనిఁ దన్మంత్రమే
ధ్యేయంబేని సమస్త విప్రులకు, నీ తేజం బమేయంబయే
నాయుశ్శ్రీబల పుష్టి కీర్తు లిహమం దాపైని ముక్త్యాప్తి తా
మై యీ నన్ను వరింపవే! యనుచు ధైర్యం బంబ! కామేశ్వరీ. 76

శా. ఇంద్రుం డెవ్వఁడు? చంద్రుఁ డెవ్వఁ? డనిలుం డెవ్వాఁడు? కంజోద్భవో
పేంద్రేశ ప్రముఖు లెవ్వరు? భవానీ! త్వన్మహోలేశ మీ
యిందుం గిందునిఁ బెంచుఁ ద్రుంచు నఖిలం బీవే భవత్త్యక్తమే
నిం ద్రైలోక్య మశక్తమై పోలుపఱు న్నిక్కంబు కామేశ్వరీ. 77

శా. ఏవేళ న్మతి యేస్థలమ్మునను నేయే రీతి గానున్నదో
యావేళ న్మతి యాస్థలమ్మునను నాయా రీతియై తీరు, సూ
ర్యావిర్భావముఁ బొద్దుగ్రుంకుటయు దృష్టాంతమ్ము లిప్పట్ల నీ
భావం బింత యెఱుంగ ధైర్యము మదిం బాటిల్లుఁ గామేశ్వరీ. 78

మ. బలమిచ్చున్ యశమిచ్చు సంపదలిడు న్భంజించు గుంజించు దు
ర్బలులం జేయు బలాఢ్యులం బొనరుచుం బాలించుఁ దేలించు నీ
కళ యేతాదృశమంచు నిక్కమెఱుఁగంగా శక్తుఁ డెవ్వాఁడు లో
కులు పల్గేతుల నట్టి సంగతుల వాక్రోశింతురి కామేశ్వరీ. 79

శా. సంసారం బతిహేయమం చతిఁగియుం జాలించుకో నేర మా
శంసాపాత్రముగాని యీ జగమునం జాపల్యమా హెచ్చు ప్ర
ధ్వంసాభావము ప్రాగభావ మనుచుం దర్కించు శాస్త్రమ్ము లీ
హింస న్మానుప నేర వయ్యది మనంబే నేర్చుఁ గామేశ్వరీ. 80

శా. ఎన్నేఁ దెచ్చితిఁ జిత్తునింక మఱి యెన్నేవస్తువు లీవనిలోఁ
గొన్నింటిం దిని గొన్ని దాఁచుననుచుం గొండాడు గాని తాఁ
గన్నుల్మూసెడివంతలో నొకటియుం గన్పట్ట వీ నీటిపై
చిన్నార్ నమ్ముటకన్నఁ బండితునకుం జేటున్నె? కామేశ్వరీ. 81

మ. తనతేర్వన్ ధనవాంఛచే జడులచెంతం బూజ చన్నిటి పో
క్కని వమ్మ్మం బొనరించుకన్న వినియోగింపం దగు న్విద్యలో
నని నా సమ్మతి, యెంత రాజయినఁ దా నాపై నొకండుండు వి
ద్య నఖండత్వము త్వత్కృపావశత నందన్వచ్చుఁ గామేశ్వరీ. 82

మ. నిను నే నమ్మినదానికీ యిహమున న్నైర్మల్యం గళావర్తియుక్
ధనముఙ్ భోగము రాజపూజ్యత కవిత్వమ్ము న్యశమ్ముఙ్ సుఖం
బును సంపూర్తిగ నిచ్చుచు న్నిరతముం బోషించు చున్నావిఁక
న్ననిఁ గొల్వం బనియేమి యొక్కరణి నెవ్వం డిచ్చుఁ! గామేశ్వరీ. 83

మ. ధనికుండైనను రిక్తుఁడైనఁ గడు లుబ్ధత్వమ్మునఙ్ మించు దు
ర్ధనుఁడైనఙ్ నృపమాత్యుఁడే నరిగినం దాతృత్వపర్యాప్తుఁడై
వినయం బొప్పఁగ నూఱులాఱులిడి బల్విశ్వాసముం జూపు ని
యనిమిత్తంబగు పేర్మిగాక యిది నాదా శక్తి? కామేశ్వరీ. 84

మ. ఇలువేల్పంచును నిన్నుఁ గొల్పుటయు కాదే సర్వలోకమ్ములఙ్
గలవేల్పెవ్వరు నీకుఁదక్క? జననీ! కళ్యాణముల్ గోరియో
కలుముల్ గోరియొ సౌఖ్యముం బడయఁగాఁ గాంక్షించియో నిన్ను ని
చ్చలు సేవించెద నెందుకే నగుఁ గటాక్షమ్మున్నఁ గామేశ్వరీ. 85

శా. నానాసాలవిశాలమై మఱియు నానాకల్పవృక్షాఢ్యమై
నానారత్నమయాచలాకలితమై నానామరప్రాప్యమై
నానాశక్తికమై సుధాలసదుదన్వద్ద్వీపమై యొప్పు నీ
వాసం బొప్పెడి నీకు మ్రొక్కెద ననుం బాలింపు కామేశ్వరీ. 86

మ. కలనైనం గనఁజేయ మొక్కపరి వేడ్క న్మంత్రిణుల్ గొల్వ ము
క్తులు గానమ్ములు సేయఁ దక్కఁగల శక్తుల్ దేవవేల్పుల్ నె
చ్చెలులై సేవయొనర్ప మధ్యగతమౌ చింతామణిం గొల్వులో
పలఁ బేరోలగముండు నీ చెలువమున్ బ్రార్థింతుఁ గామేశ్వరీ. 87

మ. ఋతురాజుల్ వసియించుచోటు సకలశ్రేయమ్ములం గూర్చు మం
త్రతతుల్ వ్రాసెడితావు సత్కళలు వేదమ్ముల్ పురాణముల్
స్మృతులుం గాయము దాల్చియుండు నెడ లోకైకేశ్వరుం డాత్మ నీ
పతి నీతో వెలుగొందు దీవి మది సంభావింతుఁ గామేశ్వరీ. 88

శా. శ్రీలై మ్రొయ్యెడలఙ్ త్రిమూర్తు లదటం జెల్వొందు దీ వెవ్వ డా
వాలం బెయ్యది ముక్తి, శుద్ధి లయముం బ్రాపించ దేపట్ల, నా
లొప్పె లక్ష్మ్యాదులు నెచ్చెలుల్ కలుములం గూడించు వెద్దాని పే
రాలాపించినమాత్రి ద్వీపమది వర్ణ్యంబౌనె? కామేశ్వరీ. 89

మ. పరగేహమ్ముల భుక్తి యన్యసతితో భాషించు బల్ రక్తి య
క్కాలకుం గాని షడ్రసక్తి పరలోకనికిం గంపించు ధీశక్తి నీ
చరణమ్ముల్గనలేని భక్తియును నిస్సారమ్ము లీయైదిటి
స్మరణంగన్నికుము మన్మనం బిదియ నిన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ. 90

శా. అంబా! నాదు ప్రమాణపూర్తిగ నొకండాలింపు వాక్రుత్తు నీ
చంబౌ జన్మము నెత్తఁగాక గడుదుశ్ఛందైన దుర్వృత్తియం
దుం బూర్ణుండఁగఁగాక నెమ్మనమునందున్ భక్తిమై నీదు సే
వం బాటించెడి వాని కిల్లజగము వ్వశ్యంబు కామేశ్వరీ. 91

శా. ఏనాఁడో భవదాజ్ఞ యాత్మగమ నేనిస్సర్వము నేవడి తృ
ష్ణాగ్నికి కాష్ఠుఁడనై చరించుటకు సిద్ధ విభ్రాంత నిక్కంబు నే
నే నా నాశము గుర్తెఱుంగుదును గాని భ్రాంతియుంగల్గు నే
మో నీ విందుకమున్న తెల్పవలెఁ మాతల్లి! కామేశ్వరీ. 92

శా. ఆ కూటవిద్యలనన్నిటిన్ స్వయముగా నార్జింపఁగా
వే యంచుం బ్రబోధించు ప్రబుద్ధగురు లోకేద్యుం గుణుంగా సహా
ధ్యాయుంగా నల తిర్పతి న్యాసి శాస్త్రప్రక్రియన్ స్వప్నమే
నాఁగూసమ్ము నిచ్చిన నిమున్ ధ్యానింతుఁ గామేశ్వరీ. 93

శా. నేనేనిత్య మెఱుంగ నన్ను నుతవాని! మతిప్పవిత్ప ప్రసా
దానా నాకు నతౌ ... కృతి కత్యా ...
ఖా నేర్పుజగడింబయే యుడె వటంచెల్లం నివృత్తి ...
... వచియింతు రియ్యాది యుపాస్యంబు నే? కామేశ్వరీ. 94

శా. ఏనాఁడుండెఱులేరు సత్కవులు? వారివ్వారు మన్త్రజ్ఞ లో
లో నెన్నని వికల్పకల్పనల నాలోచింపు టల్లంతెఁ బ
... యిట నన్ను నితాంతానందుఁ గాంచు ...
... ! నాశక్తియున స్వాంత యిది? ... కామేశ్వరీ. 95

మ. సకలమ్ముల్ సమకూర్చ దేవ మొకటే సామాన్యముం జేసి తే
మి కతంబో? సకలామయమ్ములును సవిస్త్ర న్నన్నుచేసించు ని
క్కి కలంకం బడబాపి రూపుటెకి వన్నె నీవు వక్షోజ్ఞ గొం
టికివాఁ చాడిగఁ బ్రోచుచుంట మనమంటిం జవిస్త్ర కామేశ్వరీ. 96

మ. తృణముల్ వజ్రములుగాఁగఁ జంది నొక నందింగా నిమర్థించు నీ
ఘనుమాత్రంబు కటాక్షముంచి యొక మాతాలోకనం జేసినం
గణుతింపంగ వశమ్ముగాని [illegible]లముం గాంచ[illegible] మారోగ్యముల్
ఘనతల్ శ్రేయము నా మెయి న్నిలువరావా? దేవి! కామేశ్వరీ. 97

శా. ప్రారబ్ధమ్మనె భోగ్యమన్న విధి [illegible] పాపుస్తు మా బోంట్లకుం
గారా దయ్యది చారితార్థ్యమును బొందిన[illegible]చ్చు [illegible], ని
న్నారాధించినదానికిన్ ఫలము నే నాసించు [illegible]
భారం బెంచక దీని ని వ్విధిగొ సర్వం [illegible]. 98

శా. [illegible]యోగము చేసి [illegible] నా [illegible]
[illegible]ము మూసి [illegible]
నిచ్చ న్నన్న స్మరింపనేరఁ [illegible], [illegible]
[illegible]చ్చ న్నన్న స్మరింపన నొడువు [illegible]? కామేశ్వరీ. 99

మ. కరుణ న్నిపుడే [illegible] మున్న [illegible] న్నన్న నా
తురునిం బ్రోచి [illegible] సామ్యమును [illegible], [illegible]
[illegible]! యా[illegible]గున [illegible] నీ [illegible] దుదు
[illegible] వ్యా[illegible] నీ కిది [illegible]? కామేశ్వరీ. 100

మ. పడి [illegible] తలనొప్పియో [illegible] నీ
నడి కాలమ్మునఁ గృష్ణ[illegible] ము [illegible] నా
కడకుం [illegible] దీని [illegible], ని
యదుగుల్ [illegible] కామేశ్వరీ. 101

శా. పున్నెం బెన్నఁడు చేసి వేనెఱుఁగ, [illegible] పాపం
పన్నుంపం [illegible] మష్టి[illegible] నా
పన్నుండన్ [illegible] నాకిడు నా [illegible]గ్యంబు [illegible] మా
పన్నా[illegible] కృపావా[illegible]! కామేశ్వరీ. 102

శా. "పదరా పా పదరా" యటంచు మెడపైఁ [illegible] కట్టి [illegible]
[illegible]దు రా కాలుని [illegible] లంచు మది[illegible]యున్ లేక నీ
పదభక్తి న్విపనాడి [illegible] పాదం [illegible] నార్జించి నీ
పదరాజీవము [illegible]యించితిని సంతోషింపు కామేశ్వరీ. 103

శా. బాల్యంబెల్లను గ్రీడచే జరుగఁ బో! భామారతిప్రక్రియా
లౌల్యోద్రేకముచేత యౌవనము నేలం గూలు; సంతప్తమా
మాల్యంబో యన నొప్పు వార్ధకము దా మాయుంగదా చింతలన్
శల్యంబుల్ మిగులున్ ద్వదీయ పదవిన్ సాధింపఁ గామేశ్వరీ. 104

మ. తపముం జేయఁగలేదు, దానములు నేఁ దథ్యంబుగాఁ జేయలే
దెపుడుం, బెద్దలువల్కు చట్టముల యం దిచ్చం జరింపంగలే
దిపు డేలాగుననో భవచ్చరితమం దిష్టంబు గల్గెన్ మదిన్
నెపముల్ మూలకుఁ ద్రోచి ప్రోవుమి నను న్నీచాత్ముఁ గామేశ్వరీ. 105

మ. జననీగర్భములోనఁ గొన్నిదినముల్ సాధుత్వముం జెందియుం
టినొ లేదో వివరింప రా, దవల నా శీవు ల్గణింపంగ నీ
కును శక్యంబని యెంచఁబో నవిన, నాకుం జక్కఁగా నీకడన్
మనవిం జేయఁగ నెట్లు శక్యమగు? నన్మన్నింపు కామేశ్వరీ. 106

శా. శ్రీరంజిల్లెడి పద్యముల్ శతకమై చెన్నొంద నీమీఁద నే
నారంభించిన దాది నిన్నడుగు నాయా కోర్కులం గొన్ని మున్
దీరెం దీరుచునుండెఁ దీరఁగల వీ తీ రొక్కంత సూచ్యార్థతం
గూరె న్వచ్చెడి దాని సూచన లెఱుంగుంగాదె? కామేశ్వరీ. 107

గద్య

ఇది శ్రీ ... తిరుపతి వేంకటేశ్వరులచే రచింపఁబడిన
కామేశ్వరీ శతకము సంపూర్ణము.



పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
2	13	సాధ	సాధ
7	8	చుకు	చుఁగు